APTEL/26/A4269

# అనంత సూర్య

www.ananthasurya.com తెలుగువార్త

ప్రచురణ : అనంతపురం / శ్రీ సత్యసాయి ఎడిటర్ : సి హరికృష్ణ ఆదివారం 28, జూన్ 2026 సంపుటి: 01 సంచిక :33 పేజీలు : 04 వెల: 2-00/-



## ఫ్లాట్ ఆలస్యమైతే బిల్డర్ చెల్లించాల్సిందే

- గృహ కొనుగోలుదారుల హక్కులపై సుప్రీంకోర్టు కీలక తీర్పు
- ఫ్లాట్ స్వీకరించినా నష్టపరిహారం కోరే హక్కు ఉంటుందని స్పష్టీకరణ
- వినియోగదారుల రక్షణ చట్టానికే ప్రాధాన్యం ఏడాదిలోగా కేసు పరిష్కరించాలని ఆదేశం

♦ న్యూఢిల్లీ, జూన్ 27 దేశవ్యాప్తంగా లక్షలాది మంది గృహ కొనుగోలుదారులకు ఊరటనిచ్చే కీలక తీర్పును సుప్రీంకోర్టు వెలువరించింది. ఫ్లాట్ నిర్మాణం లేదా అప్పగింతలో బిల్డర్ జాప్యం చేస్తే, అనంతరం కొనుగోలుదారు ఫ్లాట్‌ను స్వీకరించినప్పటికీ ఆ ఆలస్యానికి సంబంధించిన నష్టపరిహారం కోరే హక్కు కోల్పోరని స్పష్టంగా తేల్చిచెప్పింది. ఫ్లాట్‌ను స్వాధీనం చేసుకోవడం అంటే బిల్డర్ చేసిన జాప్యాన్ని అంగీకరించినట్లుగా భావించరాదని పేర్కొంది. ఈ తీర్పు రియల్ ఎస్టేట్ రంగంలో వినియోగదారుల హక్కులను మరింత బలోపేతం చేసే నిర్ణయంగా నిలిచింది. జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ వి. మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. 2016లో జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ఇచ్చిన నిర్ణయాన్ని పక్కనపెట్టి, సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసును పునర్విచారణకు స్వీకరించింది. నిర్మాణ జాప్యం వల్ల కొనుగోలుదారుడు అనుభవించిన ఇబ్బందులకు పరిహారం చెల్లించే బాధ్యత బిల్డర్‌పైనే ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది. ఫ్లాట్ అప్పగింత అనంతరం కూడా ఆ హక్కు కొనసాగుతుందని, వినియోగదారులు తమ చట్టబద్ధమైన హక్కులను కోల్పోరని పేర్కొంది. ఈ తీర్పు ఢిల్లీకి చెందిన టీకేఏ పద్మనాభన్ దాఖలు చేసిన కేసు విచారణ సందర్భంగా వెలువడింది. ఆయన 2005లో అభియాన్ కోఆపరేటివ్ గ్రూప్ హౌసింగ్ సొసైటీపై ఫ్లాట్ అప్పగింతలో తీవ్ర జాప్యం జరిగిందని ఆరోపిస్తూ వినియోగదారుల ఫోరంను ఆశ్రయించారు.

## డ్రగ్స్ ఆరోపణలతో తమిళనాడు మంత్రి చుట్టూ వివాదం



- ఐపీఎల్ పాత వీడియో వైరల్‌తో రాజకీయ దుమారం
- డ్రగ్స్ కాదని.. కుమార్తె కోసం మాత్రను పొడి చేశానన్న మంత్రి
- రాజీనామా డిమాండ్లు.. ఆరోపణలకు ఆధారాలు లేవన్న వివరణ

చెన్నై, జూన్ 27 తమిళనాడులో అధికార టీవీకే ప్రభుత్వంలోని మానవ వనరుల శాఖ మంత్రి డీ శరత్‌కుమార్‌కు సంబంధించిన పాత వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో రాజకీయంగా తీవ్ర చర్చ మొదలైంది. ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా స్టేడియంలో చిత్రీకరించిన ఆ వీడియోలో మంత్రి ఒక మొబైల్ ఫోన్ స్క్రీన్‌పై తెల్లటి పొడి వంటి పదార్థాన్ని ఏటీఎం కార్డు, రూ.500 నోటు సహాయంతో సరిచేస్తున్నట్లు కనిపించడం వివాదానికి దారితీసింది. ఈ దృశ్యాలను ఆధారంగా చేసుకుని ఆయన డ్రగ్స్ వినియోగించారంటూ సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం సాగింది. ఈ వ్యవహారం కొద్ది గంటల్లోనే రాజకీయ వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. వీడియో వైరల్ కావడంతో ప్రతిపక్ష నాయకులు, పలువురు సామాజిక కార్యకర్తలు మంత్రి వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనపై ప్రచారం చేస్తూనే, రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనపై ప్రచారం చేస్తూనే, మంత్రిపై ఇలాంటి ఆరోపణలు రావడం తీవ్రంగా పరిగణించాల్సిన విషయమని వారు వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి విజయ్ ఇటీవల నిర్వహించిన డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో ప్రజలు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, యువత క్రీడలను అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ వివాదం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. అదే కార్యక్రమంలో మంత్రి శరత్‌కుమార్ కూడా పాల్గొనడం చర్చకు మరో కారణమైంది.




## సరిహద్దులో ఐజీ ఆకస్మిక తనిఖీ

- ప్రతి వాహనంపై కఠిన నిఘా
- గంజాయి రవాణాపై ఉక్కుపాదం
- అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

శ్రీకాకుళం, జూన్ 27 ఆంధ్రప్రదేశ్‌ఒడిశా రాష్ట్ర సరిహద్దులో అక్రమ రవాణాను అడ్డుకునేందుకు పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం సమీపంలోని పురుషోత్తం చెక్‌పోస్ట్‌ను విశాఖపట్నం రేంజ్ ఐజీ గోపీనాథ్ జెట్టి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్‌పోస్ట్‌లో భద్రతా ఏర్పాట్లు, వాహనాల తనిఖీ విధానం, విధుల్లో ఉన్న సిబ్బంది పనితీరును పరిశీలించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భంగా విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడిన ఐజీ, సరిహద్దు చెక్‌పోస్ట్‌లో 24 గంటలూ అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.

## వెలిగొండ పూర్తి చేస్తాం -చంద్రబాబు

- నిర్వాసితులకు మరిన్ని నిధులు
- ఆగస్టు నుంచి సంజీవని అమలు
- అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

♦ మార్కాపురం, జూన్ 27 వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి తానే ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో శంకుస్థాపన చేశానని, ఇప్పుడు దానిని పూర్తిచేసి ప్రజలకు అంకితం చేసే బాధ్యత కూడా తనదేనని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. గత పాలకులు ప్రాజెక్టును పూర్తిచేయకుండా కేవలం ప్రారంభోత్సవంతో సరిపెట్టారని విమర్శించారు. మార్కాపురం జిల్లాలోని గిద్దలూరు నియోజకవర్గం కృష్ణంశెట్టి పల్లెలో నిర్వహించిన 'సంజీవని' కార్యక్రమ ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడారు. వెలిగొండ ప్రాజెక్టు మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు జీవనాడిగా మారుతుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ పనులు పూర్తిచేస్తామని భరోసా ఇచ్చారు. ప్రాజెక్టు పూర్తికి ఇంకా రూ.3,900 కోట్ల విలువైన పనులు మిగిలి ఉన్నాయని చంద్రబాబు వెల్లడించారు. నిర్వాసితుల పునరావాసం కోసం ఇప్పటికే రూ.300 కోట్లు విడుదల చేశామని, త్వరలోనే మరో రూ.600 కోట్లు అందజేస్తామని చెప్పారు. మొదటి విడతలో 1.19 లక్షల ఎకరాలకు పరిహారం చెల్లిస్తామని, అనంతరం మిగిలిన ప్రాంతాల రైతులకు కూడా పరిహారం అందజేస్తామని స్పష్టం చేశారు. కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం



రూపొందించిన 'సంజీవని' కార్యక్రమాన్ని ఈ సందర్భంగా ప్రారంభించిన ముఖ్యమంత్రి, ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఇది సమగ్ర డిజిటల్ ఆరోగ్య వ్యవస్థగా పనిచేస్తుందని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆసుపత్రులు, సూపర్ స్పెషాలిటీ సేవల వరకు ఒకే వేదికపై అనుసంధానం చేస్తామని వివరించారు. ప్రతి వ్యక్తికి డిజిటల్ ఆరోగ్య రికార్డు ఉండేలా 'సంజీవని' కార్డులు అందజేస్తామని చెప్పారు. ప్రజల ఆరోగ్యాన్ని ముందుగానే గుర్తించి నివారించే విధానాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని చంద్రబాబు తెలిపారు. మంచి ఆహారపు అలవాట్లు, యోగా, వ్యాయామంతో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు.



## 'అనంత అరణ్య'కు శ్రీకారం

అనకాపల్లి, జూన్ 27 : పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ అనకాపల్లి జిల్లా కశింకోటలో 'అనంత అరణ్య' కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ శనివారం ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్‌తో కలిసి మొక్కలు నాటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జిల్లాలో పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణ సమతుల్యతను కాపాడే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. 'నెట్ జీరో హెల్తీ క్యాంపస్' లక్ష్యంగా జిల్లాలో లక్ష మొక్కలు నాటాలని అధికారులు నిర్ణయించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వైద్యశాలలు, ప్రజా ప్రదేశాల్లో విస్తృతంగా మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు కలెక్టర్ వెల్లడించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం ద్వారానే కార్యక్రమం విజయవంతమవుతుందని అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు మొక్కల పెంపకం అత్యంత అవసరమని, ప్రజలు కూడా పెద్దఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు మొక్కల సంరక్షణలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటారు. జిల్లాను పచ్చదనంతో నింపే లక్ష్యంతో చేపట్టిన 'అనంత అరణ్య' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వైద్యశాలలు, ప్రజా ప్రదేశాల్లో విస్తృతంగా మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు కలెక్టర్ వెల్లడించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం ద్వారానే కార్యక్రమం విజయవంతవవుతుందని అన్నారు.

# అమరావతిలో అవినీతి బహిర్గతమవుతుందనే దాడులు



అనంతపురం, జూన్ 27 అనంత సూర్య : రాజధాని పేరుతో అమరావతిలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. రాజధానికి భూములు ఇవ్వని రైతులపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు దిగుతోందని, చివరకు రైతుల భూముల్లోకి నీళ్లు వదులుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో శనివారం రైతులు, రైతు పరిరక్షణ కమిటీ నేతలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బృందం వెళితే ఉండవల్లిలో టీడీపీ మూకలు దాడులకు పాల్పడ్డాయని తెలిపారు. ఇటీవల రాజధాని ప్రాంతంలోని రైతులు వైఎస్ జగన్‌ను కలిసి తమ సమస్యలు తెలియజేసి న్యాయసాయం చేయాలని కోరితే రైతు పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతుల ఆహ్వానం మేరకు శనివారం పొలాలను పరిశీలించేందుకు వెళితే టీడీపీ గూండాలు రాళ్లు, కర్రలతో దాడులు చేయడం ఏంటని ప్రశ్నించారు. రైతుల హక్కుల కోసం పోరాడుతున్న వారిపై పోలీసుల సమక్షంలోనే దాడులు చేయడం దుర్మార్గమని తెలిపారు. రాజధాని పేరుతో భూములు తీసుకున్న రైతులకు న్యాయం చేయాలన్నారు. అమరావతిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు బాహ్యాజిప్రపంచానికి తెలియకుండా చేయడమే లక్ష్యంగా టీడీపీ మూకలు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఇదంతా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ డైరెక్షన్‌లోనే జరుగుతోందని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రశ్నించే గొంతులను నొక్కడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని, పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. రాజధాని ప్రాంతంలో అన్యాయానికి గురవుతున్న రైతులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# తహసీల్దార్లు ప్రతి ఫారాన్ని తప్పనిసరిగా వెరిఫై చేయాలి

- ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో బీఎల్ఓల పాత్ర అత్యంత కీలకం
- డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్
- ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ( ఎస్ ఐ ఆర్ 2026)పై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం





పుట్టపర్తి, జూన్ 27 అనంత సూర్య:ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. తహసీల్దార్లు ప్రతి ఫారాన్ని తప్పనిసరిగా పరిశీలించి ధృవీకరించాలని, బూత్ లెవల్ అధికారులు ఈ ప్రక్రియలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నందున వారికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. శనివారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఈఆర్‌వోలు మరియు ఎన్నికల అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎస్ఐఆర్2026 పురోగతిశ్రీ సత్యసాయి జిల్లాలో మొత్తం 6 అసెంబ్లీ నియోజకవర్గాలు (మడకశిర, హిందూపురం, పెనుకొండ, పుట్టపర్తి, ధర్మవరం, కదిరి), 1,576 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. జిల్లాలో మొత్తం 14,23,839 మంది ఓటర్లు ఉండగా, అందులో 7,06,751 మంది పురుషులు, 7,17,023 మంది మహిళలు, 65 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. అన్ని నియోజకవర్గాలకు ఎన్నికల నమోదు అధికారుల (ఈ ఆర్వో )నియామకం పూర్తయింది. హిందూపురం నియోజకవర్గ ఈఆర్‌వోగా జాయింట్ కలెక్టర్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని అన్ని 1,576 పోలింగ్ కేంద్రాలకు బీఎల్ఓలను నియమించగా, ప్రస్తుతం ఎలాంటి ఖాళీలు లేవు. అదేవిధంగా పర్యవేక్షణ కోసం 156 మంది బీఎల్ఓ సూపర్‌వైజర్లు నియమించబడ్డారు. జూన్ 27 మధ్యాహ్నం 12 గంటల నాటికి, జిల్లాలో ఓటర్ల ఫారాల పంపిణీ 93.07 శాతం పూర్తై 13,25,147 ఫారాలు పంపిణీ చేయబడ్డాయి. డిజిటలైజేషన్ ప్రక్రియ 19.88 శాతం పూర్తై 2,83,066 ఫారాలు డిజిటల్ రూపంలో నమోదు చేయబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, ప్రతి ఫారాన్ని తహసీల్దార్లు తప్పనిసరిగా వెరిఫై చేయాలని ఆదేశించారు. బీఎల్ఓలు వివిధ ఫారాలపై పూర్తి అవగాహనతో పని చేసి, ప్రత్యేక సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు. జూలై 14వ తేదీలోగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్వో కొండయ్య, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఈఆర్‌వోలు, ఎన్నికల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ లో బీఎల్ఏలే చాలా కీలకం.. ఎమ్మెల్యే పరిటాల సునీత



అనంతపురం, జూన్ 27 అనంత న్యూస్ : స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ఐఆర్) లో బూత్ లెవల్ ఏజెంట్లదే కీలకమని.. వారు ప్రతి ఇంటికి వెళ్లేలా నాయకులు చూడాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రామగిరి మండల కేంద్రంలోని పంచాయతీ రాజ్ శాఖ అతిథి గృహంలో మండల నాయకులతో ఎస్ఐఆర్ పై సమావేశం నిర్వహించారు. బీఎల్ఏలు క్షేత్రస్థాయిలో ఎదుర్కొనే పరిస్థితులు, ఓటరు ధృవీకరణ విధానం, కుటుంబ లింకేజీలు, డ్రాఫ్ట్ జాబితా పరిశీలన, అభ్యంతరాల ప్రక్రియ తదితర అంశాలపై చర్చించారు. ఇప్పటి వరకు బీఎల్ఏలు ఎంత వరకు డోర్ టూ డోర్ పూర్తి చేశారన్నది ఆరా తీశారు. కొన్ని చోట్ల ఇంకా కొందరు ఈ ప్రక్రియను వేగవంతం చేయకపోవడాన్ని ప్రస్తావించారు. మండల నాయకులు, క్లస్టర్, యూనిట్ ఇన్ ఛార్జిలు ఈ విషయంపై చొరవ తీసుకోవాలన్నారు. ఈనెల 15వ తేది నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతీ 20-25 ఏళ్లకోసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ జరుగుతుందని.. 2002 ఓటర్ల జాబితాను పరిగణనలోకి తీసుకుని స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ ప్రక్రియను చేస్తున్నారన్నారు. జులై 14వ తేదీలోగా రెండుసార్లు ఓట్ల మ్యాపింగ్ చేస్తారని.. జులై 15 నుంచి ఆగస్టు నెలాఖరు వరకు ఇంటింటి ప్రచారం చేపట్టాల్సి ఉంటుందన్నారు. దీని పట్ల నిర్లక్ష్యంగా ఉంటే భవిష్యత్ లో మనకు నష్టం జరిగే అవకాశం ఉంటుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు ఉండాలని.. అనర్హులకు తావు లేకుండా చూడాలన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్

**ఎస్ఐఆర్ ప్రక్రియను పార్టీ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి పరిటాల శ్రీరామ్**





ధర్మవరం, జూన్ 27 అనంత సూర్య:ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని తెలుగుదేశం పార్టీ నాయకుడు పరిటాల శ్రీరామ్ తెలిపారు. ధర్మవరం పట్టణంలోని ఎర్రగుంట సర్కిల్‌లో ఉన్న పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అందిన ప్రతి ఫిర్యాదును పీజీఆర్ఎస్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీ ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై సమీక్షించారు. అర్హులైన ఏ ఒక్కరి ఓటు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా పార్టీ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. ధర్మవరం నియోజకవర్గంలో ఓటరు మ్యాపింగ్, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన గడువులోగా 100 శాతం పూర్తి అయ్యేలా బీఎల్‌వోలతో సమన్వయం చేసుకోవాలని పార్టీ శ్రేణులకు పరిటాల శ్రీరామ్ దిశానిర్దేశం చేశారు. ధర్మవరం పట్టణంలోని ఎర్రగుంట సర్కిల్‌లో ఉన్న పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరించారు.

# నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

కొత్తచెరువు, జూన్ 27 అనంత సూర్య:శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ప్రమీల సూచనలతో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కొత్తచెరువు మండలం తలమర్ల గ్రామంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత ఆధ్వర్యంలో జరిగిన



ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం (డీసీపీయూ) కౌన్సిలర్ శివలత విద్యార్థులకు వ ూ ద క ్ర ద వ్యా ల దుర్వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్పరిణామాలపై వివరించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని సూచించారు. అలాగే వ్యసనానికి గురైన వారికి పునరావాసం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచిన ఎన్ ఎం బి ఏ టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ 14446 గురించి అవగాహన కల్పిస్తూ, అవసరమైన వారు ఈ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. వ్యసన నిర్మూలన, నివారణ ద్వారా ఆరోగ్యవంతమైన, సురక్షితమైన, ఉత్పాదక సమాజ నిర్మాణమే నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత, డీసీపీయూ కౌన్సిలర్ శివలత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

# కారు డ్రైవింగ్, సీసీటీవీ ఇన్‌స్టాలేషన్‌లో ఉచిత శిక్షణ

కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ ఎన్. శాంతి ప్రియ

పుట్టపర్తి, జూన్ 27 అనంత సూర్య:శ్రీ సత్యసాయి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన 18 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతకు కారు డ్రైవింగ్ మరియు సీసీటీవీ ఇన్‌స్టాలేషన్ విభాగాల్లో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్‌సెటీఐ) డైరెక్టర్ ఎన్. శాంతి ప్రియ తెలిపారు. జూలై మూడో వారం నుంచి కారు డ్రైవింగ్‌లో 30 రోజులపాటు, సీసీటీవీ ఇన్‌స్టాలేషన్‌లో 14 రోజులపాటు శిక్షణ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి సౌకర్యాలు కల్పించబడతాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, నాలుగు పాస్‌పోర్టు సైజు ఫోటోలు, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్, విద్యార్హత ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ ప్రతులతో పుట్టపర్తి రోడ్డులోని బ్రాహ్మణపల్లిలో ఉన్న కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 97050 91727, 93914 86269 నంబర్లలో సంప్రదించాలని డైరెక్టర్ ఎన్. శాంతి ప్రియ తెలిపారు.




## జూన్ 30న అమరాపురంలో మెగా జాబ్ మేళా


పుట్టపర్తి, జూన్ 27 అనంత సూర్య:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జూన్ 30వ తేదీ ఉదయం 9 గంటలకు మడకశిర నియోజకవర్గంలోని అమరాపురం ఎంపీడీఓ కార్యాలయంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ తెలిపారు. ఈ



సందర్భంగా జాబ్ మేళా పోస్టర్‌ను వారు విడుదల చేశారు. ఈ జాబ్ మేళాలో యూనో మిండా, భారత్ స్వాముక్తి, కియా ఇండియా, టాటా ఎలక్ట్రానిక్స్, ఫాక్స్‌కాన్, సంగ్‌వూ హైటెక్, కేఐఎంఎల్, హ్యుందాయ్ మొబిస్, ఎల్ఎంఎస్, కేఎస్‌హెచ్ ఆటోమోటివ్ తదితర సుమారు 10 ప్రముఖ కంపెనీలు పాల్గొని అభ్యర్థులకు ప్రత్యక్ష ఇంటర్వ్యూలు నిర్వహించనున్నాయి. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, పీజీ విద్యార్హత కలిగిన 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల యువత ఈ జాబ్ మేళాకు అర్హులని తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ.15 వేల నుంచి రూ.25 వేల వరకు వేతనం లభించే అవకాశం ఉందన్నారు. అభ్యర్థులు తమ విద్యార్హతల ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డు వెంట తీసుకురావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 99666 82246 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు. అలాగే అర్హులైన అభ్యర్థులు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ పోర్టల్‌లో ముందస్తుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణించాలి

బుక్కపట్నం, జూన్ 27 అనంత సూర్య:ఆడపిల్లలు ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో రాణిస్తూ, "అమ్మాయి అబల కాదు.. సబల" అని నిరూపించే స్థాయికి ఎదగాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ అయ్యగారి రజిత అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రమీల ఆదేశాల మేరకు పుట్టపర్తి ప్రాజెక్టు పరిధిలోని బుక్కపట్నం మండలం గూనిపల్లి గ్రామంలో "బేటీ బచావో -- బేటీ పడావో" అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ, బాలికలు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అలాగే మిషన్ శక్తి, సఖి కేంద్రం, చైల్డ్ హెల్ప్‌లైన్, మంచి స్పర్శ--చెడు స్పర్శ (గుడ్ టచ్--బ్యాడ్ టచ్) అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణ, ప్రీ-స్కూల్ విద్య, అలాగే ప్రజల అభిప్రాయాల కోసం నిర్వహిస్తున్న ఐవీఆర్ కాల్స్ గురించి గ్రామ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాముదుర్తి సెక్టార్ అంగన్‌వాడీ కార్యకర్తలు, గూనిపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ ఓ.ఆనంద్ సమావేశం



అనంతపురం, జూన్ 27 అనంత సూర్య : అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఎన్ని ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేసాం, ఎన్ని తిరిగి తీసుకున్నాం, అన్ని వివరాలు తెలియజేసారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు బిఎల్ఏలను ఎక్కువ మందిని నియమించాలని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయాస్ కుమార్, డిఆర్ఓ ఏ.మలోల, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజు, తెలుగుదేశం ప్రతినిధి నారాయణస్వామి, బిజెపి ప్రతినిధి ఈశ్వర్ ప్రసాద్, జనసేన పార్టీ ప్రతినిధి కిరణ్ కుమార్, వైఎస్ఆర్సిపి ప్రతినిధి సోమశేఖర్ రెడ్డి, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి మసూద్ వలి, సిపిఐ (ఎం) ప్రతినిధులు బాలరంగయ్య, తదితరులు పాల్గొన్నారు..

## పాత పింఛన్ల అమలుపై ప్రభుత్వానికి ఏపీయూఎస్ కృతజ్ఞతలు

ఓ.డి. చెరువు, జూన్ 27 అనంత సూర్య:జీవో నెం. 57 ప్రకారం 2004లో నియమితులైన సుమారు 11 వేల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పాత




పింఛన్ విధానం వర్తింపజేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఏపీయూఎస్) ఓ.డి. చెరువు శాఖ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి కందుల శ్రీనివాసులు, అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను గుర్తించి ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ నిర్ణయాలు అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా ఉద్యోగులు, ఉపాధ్యాయుల సంక్షేమానికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీయూఎస్ మండల నాయకులు, సభ్యులు పాల్గొని ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్ట భద్రత ఉండాలి

జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్



అనంతపురం, జూన్ 27 అనంత సూర్య:ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు ఉండాలని, సీసీ కెమెరాల పర్యవేక్షణతో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అధికారులను ఆదేశించారు. శనివారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా అనంతపురం నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం సమీపంలోని ఈవీఎం గోడౌన్లను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోడౌన్ల భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, లాగ్‌బుక్ నిర్వహణను పరిశీలించిన ఆయన, ఎలాంటి లోటుపాట్లు లేకుండా భద్రతా చర్యలు కొనసాగించాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీల్లో అసిస్టెంట్ కలెక్టర్ సుయాస్ కుమార్, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్ కనకరాజ్, సామ్యూల్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.ు

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి
జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. ఈ.బి. దేవి



అనంతపురం, జూన్ 27 అనంత సూర్య:పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. ఈ.బి. దేవి పిలుపునిచ్చారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా శనివారం ఆర్ట్స్ కళాశాల మైదానం నుంచి నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జూన్ 28 నుంచి జూలై 1 వరకు జిల్లా వ్యాప్తంగా ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 2,83,430 మంది చిన్నారులను గుర్తించి, వారికి పోలియో చుక్కలు అందించేందుకు 1,623 కేంద్రాలు, 5,247 మంది సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక మొబైల్ బృందాలను కూడా నియమించినట్లు తెలిపారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించి, పోలియో నిర్మూలనలో భాగస్వాములు కావాలని డా. ఈ.బి. దేవి కోరారు. ఈ కార్యక్రమంలో డీఐఓ డా. ప్రసన్న భారతి, జిల్లా వైద్య శాఖ అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, నర్సింగ్, ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లాలో 2,83,430 మంది చిన్నారులను గుర్తించి, వారికి పోలియో చుక్కలు అందించేందుకు 1,623 కేంద్రాలు, 5,247 మంది సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక మొబైల్ బృందాలను కూడా నియమించినట్లు తెలిపారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించి,

.

# రేషన్ పంపిణీలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు



అనంతపురం, జూన్ 27 అనంత సూర్య : రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని.. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. తన క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ముందుగా ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులతో ఆయన సమావేశ-మయ్యారు. నాలుగు పంచాయతీల్లో ఉన్న సమస్యల గురించి చర్చించారు. ప్రస్తుతం తాగునీరు ఎంత మేర సరఫరా అవుతోంది.. ఎక్కడైనా సమస్య ఉందా అని ఆరా తీశారు. అలాగే డ్రైనేజీ సమస్యల గురించి ఆరా తీశారు. త్వరితగతిన చేపట్టాల్సిన వాటిపై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే తాగునీటి సమస్య ఎక్కడా లేకుండా చూసుకోవాలన్నారు. జలజీవన్ మిషన్ కింద చేపడుతున్న పనులు పురోగతి కూడా చర్చించారు. ఆ పనులను వేగవంతం చేయాలన్నారు. అనంతరం ఆర్టీసీ డిపో మేనేజర్, డీఈలతో సమావేశం నిర్వహించారు. అనంతపురం డిపోకు కొత్తగా ఎలక్ట్రిక్ బస్సులు వచ్చిన నేపథ్యంలో వాటిని ఎక్కడ వినియోగించాలన్నది చర్చించారు. అనంతపురం డిపోకి కేటాయించిన ఎలక్ట్రిక్ బస్సులను ఇక్కడే వినియోగించాలని.. ప్రయాణికుల అవసరం కూడా ఎక్కువగా ఉందన్నారు. వీటితో పాటు పాత బస్సులను కూడా ఎక్కడిక్కడే ఉండేలా వేరే డిపోలకు పంపించకుండా యధావిధంగా ఉంచాలని ఆదేశించారు. స్త్రీ శక్తి పథకం అమలవుతున్న నేపథ్యంలో కొత్త బస్సుల అవసరం ఎక్కువగా ఉందన్నారు. జిల్లా కేంద్రం నుంచి రాకపోకలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి.. బస్సులను అవసరం ఎక్కువగా ఉంటుందన్నారు. అలాగే ఎలక్ట్రిక్ బస్సుల కోసం ప్రత్యేక స్టాండ్ ఏర్పాటు గురించి కూడా చర్చించారు. మరోవైపు పౌరసరఫరాల శాఖ అధికారులతో కూడా ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న రేషన్ పంపిణీ గురించి చర్చించారు. 60ఏళ్లు దాటిన వృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరఫరా చేయాలన్నారు. దీని పై ఎక్కడైనా ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే రేషన్ బియ్యం తూకాలు కూడా కచ్చితంగా ఉండాలని.. ఎవరైనా బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.

## సరిహద్దుల్లో నిఘా పెంచాలి మాదకద్రవ్యాల నెట్‌వర్క్‌ను పూర్తిగా ధ్వంసం చేయాలి





- పోలీసు ఎక్సైజ్ శాఖలు సమన్వయంతో ఉమ్మడి ఆపరేషన్లు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్

పుట్టపర్తి, జూన్ 27 అనంత సూర్య;శ్రీ సత్యసాయి జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన నార్కోటిక్స్ కో-ఆర్డినేషన్ (ఎన్‌సీఓఆర్‌డీ) కమిటీ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల రవాణా, విక్రయాల నియంత్రణకు చేపడుతున్న చర్యలను సమీక్షించారు. యువత భవిష్యత్తును దెబ్బతీసే మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలని, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి గంజాయి, డ్రగ్స్ సరఫరా గొలుసును గుర్తించి పూర్తిగా నిర్మూలించాలని అధికారులను ఆదేశించారు. గతంలో నమోదైన మాదకద్రవ్యాల కేసుల నిందితులు, రవాణాదారులు, మధ్యవర్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని, జిల్లాలోకి ఇతర ప్రాంతాల నుంచి మాదకద్రవ్యాలు ప్రవేశించకుండా సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద తనిఖీలను మరింత కట్టుదిట్టం చేయాలని సూచించారు. అలాగే పోలీసు, ఎక్సైజ్ శాఖలు సమన్వయంతో ఉమ్మడి ఆపరేషన్లు నిర్వహించాలని, పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో ప్రత్యేక నిఘా కొనసాగిస్తూ విద్యార్థుల్లో మాదకద్రవ్యాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ ప్రసాద్, జిల్లా నిషేధ ఎక్సైజ్ అధికారి గోవింద నాయక్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నరసింహులు, ఎన్-సీఓఆర్‌డీ కమిటీ సభ్యులు, జిల్లాలోని పోలీసు ఇన్‌స్పెక్టర్లు, ఎక్సైజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనంత యువకుడికి లండన్ లో అరుదైన గౌరవం

అనంతపురం, జూన్ 27 అనంత సూర్య : నగరానికి చెందిన యువ పరిశోధకుడు, సామాజిక అధ్యయనశీలి గొర్తి ఉదయ్ కిరణ్ కు లండన్ లో అరుదైన గౌరవం దక్కింది. ఈ వేడుకలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (లండన్) సంస్థ సిఈఓ సంతోష్ శుక్లా, రాజేష్ శుక్ల, బ్రిటన్ పార్లమెంటు సభ్యులు గరేత్ బకాన్, వీరేంద్ర శర్మ, మిస్ ఇంగ్లాండ్ లిమిటెడ్ డైరెక్టర్ యాంజీ బిస్లె తదితరులు అవార్డును అందజేశారు. "గ్రామీణ యువతపై సోషల్ మీడియా ప్రభావం : ఒక అధ్యయనం" అనే అంశంపై ఆయన సమర్పించిన పరిశోధనా పత్రానికి అంతర్జాతీయ గుర్తింపు లభించింది. లండన్ నగరంలోని బ్రిటన్ పార్లమెంట్ సభా మందిరంలో ఉదయ్ కిరణ్ ను ఘనంగా సత్కరించారు. ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ నల్లాని రాజేశ్వరి, ప్రభుత్వ హెడ్మాష్టర్ గొర్తి వెంకటస్వామి దంపతుల కుమారుడైన ఉదయ్ కిరణ్ ను ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు. తిరుపతి లోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎం.ఏ., సోషియాలజీ పూర్తి చేసిన ఉదయ్ కిరణ్ ప్రస్తుతం పోటీపరీక్షలకు సిద్ధవ-ంవుతున్నారు. అనంతపురం రామ్ నగర్ లోని ఉదయ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఐదవ తరగతి వరకు ప్రాథమికవిద్య నభ్యసించారు. ఇక్కడ జాతీయ రహదారి లోని శ్రీ చైతన్య పాఠశాలలో 6, 7 తరగతులు పూర్తి చేశారు. బెంగళూరు వద్ద ఆకాష్ ఇంటర్నేషనల్ స్కూల్లో 9 నుంచి 12 వ తరగతి వరకూ సిబిఎస్ఈ సిలబస్ లో మంచి ఫలితాలు సాధించారు. హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ చదువుతూ, కెపి 21 వ సెంచరీ ఐఏఎస్ అకాడమీలో యూపీఎస్సీ పరీక్షలకు ప్రాథమిక శిక్షణ పొందారు. బి.ఏ., (ఈపిపి) పూర్తిచేశాక, ఢిల్లీలోని ప్రముఖ శిక్షణా సంస్థ నుంచి ఆన్లైన్ ద్వారా తర్ఫీదు పొందుతున్నారు. అంతర్జాతీయంగా సింగపూర్, దుబాయ్, బ్రిటన్ వంటి దేశాలను సందర్శించారు. దేశంలో ప్రసిద్ధి పొందిన విద్యావేత్తలు, సామాజికవేత్తలను వ్యక్తిగతంగా కలిసి పలు అంశాలపై చర్చించి మంచి అవగాహనను పెంచుకున్నారు. ప్రముఖ స్వచ్ఛంద సంస్థలు రాస్, పాస్, ఆర్.డి.టి. ల కార్యక్రమాలను ప్రత్యేకంగా పరిశీలించారు. వారు నిర్వహిస్తున్న అనాథల, అంధుల, వృద్ధుల ఆశ్రమాలను తరచూ సందర్శించారు. ఎస్వీ యూనివర్సిటీలో ఎం.ఏ., (సోషియాలజీ) చదివే కాలంలో ప్రాజెక్టు వర్క్ గా చేసిన అంశం మీద ఆసక్తితో మరింత లోతుగా అధ్యయనం సాగించారు. రాయలసీమ జిల్లాల్లోని పలు గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి, అక్కడి యువత మీద సామాజిక మాధ్యమాల ప్రభావం గురించి ప్రత్యేక అధ్యయనం చేశారు. నగరాలతో పాటు గ్రామాలను కూడా సోషల్ మీడియా బాగా ఆకర్షించినట్లు గమనించారు. మాదక ద్రవ్యాల నియంత్రణ, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై కూడా ప్రత్యేక అధ్యాయాల్లో లోతుగా చర్చించారు. ఫలితాలను శాస్త్రీయంగా అధ్యయనం చేసిన ఉదయ్ కిరణ్ తనదైన శైలిలో విశ్లేషించారు. మెంటార్ చంద్రశేఖర్, తల్లిదండ్రులు, గురువుల ప్రోత్సాహంతో తన పరిశోధనా పత్రాలను "వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్" (లండన్) వారి దృష్టికి తీసుకెళ్లారు. సామాజిక అంశాల పట్ల ఇతనికున్న ఆసక్తి, అవగాహనను గుర్తించిన ఆ సంస్థ సిఈఓ సంతోష్ శుక్లా ప్రత్యేకంగా లండన్ కు ఆహ్వానించారు. సాక్షాత్తూ బ్రిటన్ పార్లమెంట్ లోని సభామందిరంలో ఘనంగా సత్కరించారు. అక్కడి పార్లమెంట్ సభ్యుల డైనింగ్ హాల్ లోనే బ్రిటిష్ అధికారులు, ఎంపి లతో కలిసి గౌరవంగా విందును కూడా ఏర్పాటు చేశారు. బ్రిటన్ పార్లమెంట్ ను సందర్శించే అరుదైన అవకాశం తనకు రావడం పట్ల సామాజిక పరిశోధక విద్యార్థి గొర్తి ఉదయ్ కిరణ్ ఆనందం వ్యక్తం చేశారు. భారతదేశంలో గ్రామీణాభివృద్ధి, పేదరిక నిర్మూలన, సామాజిక సాధికారత కోసం భవిష్యత్తులో తన వంతు కృషి సాగి-స్తానని ఉదయ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఇది గొప్ప మైలురాయి : సిఈఓ

వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ తన 10వ సమ్మిట్ - అంతర్జాతీయ అవార్డుల ప్రదానోత్సవం యూకే పార్లమెంట్‌లోని ప్రతిష్టాత్మకమైన హౌస్ ఆఫ్ కామన్స్, ప్యాలెస్ ఆఫ్ వెస్ట్‌మిన్‌స్టర్‌లో ఘనంగా జరిగిందని అధికారికంగా ప్రకటించింది. ఈ వేడుక సంస్థ చరిత్రలోనే అత్యంత ముఖ్యమైన సమావేశాలలో ఒకటిగా నిలవనుంది. ఈ విశిష్టమైన వేడుక, యూకే (యునైటెడ్ కింగ్‌డమ్), యూఎస్ఏ (యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా), రష్యా, ఫ్రాన్స్, ఇటలీ, ఇండియా, నే-



పాల్, కజకిస్తాన్, కెనడా, మెక్సికో, పోర్చుగల్, స్పెయి-ంన్, స్విట్జర్లాండ్, బెల్జియం, జర్మనీ, ఈజిప్ట్, స్వీడన్, నార్వే, ఫిన్లాండ్, పోలాండ్, జపాన్, ఆస్ట్రేలియా, మారిషస్ దేశాల నుండి వచ్చిన అత్యుత్తమ వ్యక్తులు, సంస్థలను సత్కరించే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, ప్రజా సేవ, దౌత్యం, వ్యాపార రంగాలలో రాణించిన వారిని కీర్తించింది.

ఈ వేడుకలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (లండన్) సంస్థ సిఈఓ సంతోష్ శుక్లా, రాజేష్ శుక్ల, బ్రిటన్ పార్లమెంటు సభ్యులు గరేత్ బకాన్, వీరేంద్ర శర్మ, మిస్ ఇంగ్లాండ్ లిమిటెడ్ డైరెక్టర్ యాంజీ బిస్లె తదితరులు అవార్డును అందజేశారు. ప్రపంచ ప్రముఖులు, క్యాబినెట్ మంత్రులు, దౌత్యవేత్తలు, విధాన రూపకర్తలు, అంతర్జాతీయ వ్యాపార నాయకులు వంటి ఉన్నత స్థాయి ప్రతినిధులు హాజ-రయ్యారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ప్రాముఖ్యతను సంతరించుకుంది. విభిన్న దేశాలు, రంగాలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటున్న ఈ వేడుక, అర్థవంతమైన చర్చలను ప్రోత్సహించి, అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేస్తుందని నిర్వాహకులు ఆశిస్తున్నారు.

ప్రపంచ ఐక్యత, గుర్తింపు, పురోగతిని ప్రోత్సహించడంలో ఈ వేడుకల ప్రాముఖ్యతను నొక్కిచెబుతూ, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సీఈఓ సంతోష్ శుక్లా సభలో ప్రకటన చేశారు. ఈ వేడుక శ్రేష్ఠతను గౌరవించడమే కాకుండా, ప్రపంచ పరివర్తన దిశగా సామూహిక బాధ్యతను ప్రేరేపిస్తుందని ఆయన పేర్కొన్నారు. దాని అంతర్జాతీయ ప్రభావం, ఉన్నత స్థాయి భాగస్వామ్యంతో, 10వ సమ్మిట్ - అవార్డుల ప్రదానోత్సవం యూకే పార్లమెంట్ నడిబొడ్డున ఒక మైలురాయి సమావేశంగా నిలుస్తుందని వాగ్దానం చేశారు.

అనంత సూర్య
తెలుగువార్త

ఆదివారం 28 జూన్ 2026

# ఇంటి నుంచే దివ్యాంగులకు ప్రోత్సాహం మొదలు కావాలి






అనంతపురం, జూన్ 27 అనంత న్యూస్ : దివ్యాంగులను ప్రోత్సహించడం ఇంట్లో కుటుంబసభ్యుల నుంచి ప్రారంభం కావాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండల కేంద్రంలోని పంచాయతీరాజ్ శాఖ అతిథి గృహంలో దివ్యాంగులకు అవసరమైన కృత్రిమ అవయవాలు, సహాయక పరికరాలను ఉచితంగా అందజేశారు. రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలకు చెందిన 64 మంది దివ్యాంగులకు 2025-26 సంవత్సరానికిగాను రూ.20లక్షలు విలువ చేసే పరికరాల్ని అందజేశారు. భారత ప్రభుత్వ రంగ సంస్థ అలింకోవారు, సర్వ శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందించారు. పెద్ద, మధ్యస్థ సైజు వీల్‌చైర్లు, వాకర్స్, ట్రైసైకిల్స్, 7 నుంచి 18 సంవత్సరాల పిల్లలకు టీఎంఎల్ఎం కిట్స్, కమోడ్ సౌకర్యంతో కూడిన సీపీ వీల్‌చైర్లు, బీటీఈ డిజిటల్ వినికిడి పరికరాలు, పెద్దల కోసం రోలేటర్లు, బ్రెయిలీ కిట్లు ఇందులో ఉన్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ మేనరికపు వివాహాలు, జన్యులోపాల కారణంగా దివ్యాంగులుగా జన్మిస్తుంటారన్నారు. ఇలాంటి పిల్లలను ధైర్యంగా ముందుకు తీసుకెళ్తున్న తల్లిదండ్రులకు చేతులెత్తి నమస్కరించాలన్నారు. అయితే కొంత మంది మాత్రం దివ్యాంగులైన పిల్లల్ని చిన్న చూపు చూడటం, నాలుగు గోడల మధ్యనే ఉంచడం, మిగిలిన పిల్లలతో సమానంగా చూడకపోవడం వంటివి చేస్తున్నారన్నారు. దీని వలన వారిలో ఆత్మస్థైర్యం మరింత దెబ్బతింటుందన్నారు. వారిని బయటకు తీసుకెళ్లడం కొంత కష్టమే అయినా మొదట కుటుంబసభ్యులే నిర్లక్ష్యం చేస్తే వారిని ఎవరూ ఆదరించరన్నారు. వారు ధైర్యంగా అడుగులు ముందుకు వేస్తే.. పిల్లలు కూడా రాణిస్తారన్నారు. పక్క వారు ఏదో అంటారన్న ఉద్దేశ్యంతో వారిని ఇంటికే పరిమితం చేయవద్దన్నారు. ఇప్పటికి చాలా మంది దివ్యాంగులు ఇంటిలోనే పని చేస్తూ స్వియఆర్జన చేస్తున్నారని.. ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. మేనరికపు వివాహాల గురించి కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు ప్రభుత్వం కూడా దివ్యాంగులను ప్రోత్సహిస్తోందన్నారు. గతంలో మూడు వేలు ఉన్న పింఛన్ ను 6వేలు చేసిందని.. పూర్తి స్థాయిలో మంచానికి పరిమితమైన వారికి 15వేలు ఇస్తున్నట్టు తెలిపారు. దివ్యాంగ శక్తి ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారని.. వారి సహాయకులకు 50శాతం రాయితీ ఇస్తున్నారన్నారు. ఇప్పుడు ఇంత ఖరీదైన పరికరాలను ఉచితంగా అందజేస్తున్నారన్నారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# బాల్యవివాహాల నిర్మూలనే లక్ష్యం: ఐసీడీఎస్ సూపర్వైజర్ రజిత



కొత్తచెరువు, జూన్ 27 అనంత సూర్య:బాల్యవివాహాలు లేని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ అయ్యగారి రజిత అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా ఐసీడీఎస్ పీడీ ప్రమీల ఆదేశాల మేరకు పుట్టపర్తి ప్రాజెక్ట్ పరిధిలోని కొత్తచెరువు మండలం తలమర్ల ఉన్నత పాఠశాలలో శనివారం 'బేటీ బచావో--బేటీ పడావో' కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ ఆడపిల్లలు విద్యతో అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని, బాల్యవివాహాల వల్ల కలిగే శారీరక, మానసిక దుష్పరిణామాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అలాగే మహిళా రక్షణ చట్టాలు, మిషన్ శక్తి, సఖి కేంద్రం సేవలు, చైల్డ్ హెల్ప్‌లైన్, 'గుడ్ టచ్--బ్యాడ్ టచ్' అంశాలపై వివరించారు. కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది శివలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి



కొత్తచెరువు, జూన్ 27, అనంత సూర్య: కొత్తచెరువు మండలం, తలమర్ల గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు సురేంద్ర రెడ్డి కుమార్తె భావన, పవన్ కుమార్ రెడ్డిల వివాహ వేడుక శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి పుట్టపర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళ్యాణ వేదికపై నూతన వధూవరులు పవన్ కుమార్ రెడ్డి - భావనలను శ్రీధర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి, అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వారి వైవాహిక జీవితం నూరేళ్ల పాటు పచ్చగా సాగాలని ఆయన ఆకాంక్షించారు. వధూవరుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు ఆయన తన శుభాకాంక్షలు తెలియజేశారు. సురేంద్ర రెడ్డి కుమార్తె భావన, పవన్ కుమార్ రెడ్డిల వివాహ వేడుక శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి పుట్టపర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళ్యాణ వేదికపై నూతన వధూవరులు పవన్ కుమార్ రెడ్డి - భావనలను శ్రీధర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి, అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వారి వైవాహిక జీవితం నూరేళ్ల పాటు పచ్చగా సాగాలని ఆయన ఆకాంక్షించారు. వధూవరుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు ఆయన తన శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వైవాహిక జీవితం నూరేళ్ల పాటు పచ్చగా సాగాలని ఆయన ఆకాంక్షించారు. వధూవరుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు ఆయన తన శుభాకాంక్షలు తెలియజేశారు. సురేంద్ర రెడ్డి కుమార్తె భావన, పవన్ కుమార్ రెడ్డిల వివాహ వేడుక శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి పుట్టపర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

# అక్రమ రిజిస్ట్రేషన్లపై చట్టపరమైన చర్యలు తప్పవు

**జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్**



అనంతపురం, జూన్ 27 అనంత సూర్య:ఆస్తుల రిజిస్ట్రేషన్లు అక్రమంగా జరిగినట్లు నిర్ధారణ అయితే వాటిని రద్దు చేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ స్పష్టం చేశారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సెక్షన్ 77-ఏ కింద నమోదైన రిజిస్ట్రేషన్ కేసులపై జిల్లా స్థాయి కమిటీతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన అక్రమ రిజిస్ట్రేషన్ల ఫిర్యాదులను ప్రభుత్వ నిబంధనల మేరకు క్షుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో లోపాల కారణంగా క్రయ, విక్రయదారులకు ఎలాంటి నష్టం కలగకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాస్ కుమార్, ఆర్డీఓలు రామ్మోహన్, ఆర్‌బీఎస్‌కే శ్రీనివాస్, వసంతబాబు, జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ అధికారి శ్రీనివాసులు, కనేకల్ సబ్‌రిజిస్ట్రార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 29న ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ రద్దు

**జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్**



అనంతపురం, జూన్ 27 అనంత సూర్య:ఈనెల 29వ తేదీ (సోమవారం) అనంతపురం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక మరియు రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహించడం లేదని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు. జూలై 1న బుక్కరాయసముద్రం మండలంలోని కేంద్ర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ హాజరవుతున్న నేపథ్యంలో, వీవీఐపీ పర్యటన ఏర్పాట్లు, భద్రతా సమన్వయ కార్యక్రమాల్లో అధికారులు నిమగ్నమై ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి, ఆ రోజు అర్జీలతో కలెక్టరేట్‌కు రావద్దని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# జిల్లా, మండల పరిషత్ కార్యాలయాల్లో ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌ల ఏర్పాటు

**జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి**



అనంతపురం, జూన్ 27 అనంత సూర్య:ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేసేందుకు జిల్లా పరిషత్‌తో పాటు అన్ని మండల పరిషత్ కార్యాలయాల్లో ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు ఉమ్మడి అనంతపురం జిల్లా జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి తెలిపారు. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల కలెక్టర్లు ఓ. ఆనంద్, ఎ. శ్యామ్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఈ హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి హెల్ప్‌డెస్క్‌లో ఒక డిప్యూటీ ఎంపీడీఓ, ఒక జూనియర్ అసిస్టెంట్‌ను అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ప్రజలు ఎస్ఐఆర్‌కు సంబంధించిన సందేహాలు ఉంటే ఆయా హెల్ప్‌డెస్క్‌లను నేరుగా లేదా ఫోన్ ద్వారా సంప్రదించి నివృత్తి చేసుకోవాలని జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి సూచించారు.

# పేదలకు అన్నదానం



అనంతపురం, జూన్ 27 అనంత సూర్య : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం, శ్రీ విఘ్నేశ్వరాయ నమః శ్రీ సద్గురు సాయినాథ్ మహారాజ్ అన్నప్రసాద సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్. నిర్మలమురళి అన్నదానం చేశారు. ట్రస్ట్ సభ్యుల సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని శనివారం ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. సుదూర ప్రాంతాల నుంచి ఆసుపత్రికి వచ్చే పేదలు ఆకలి తీర్చడానికి అదృష్టం ఉండాలన్నారు. దేవుడు మాకు ఇచ్చిన కొంతలో పేదలకు ఏదో ఒక రూపంలో సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. బాధ్యతగా పేదల ఆకలి తీర్చడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఇవాళ దాదాపు 200 మందికి పైగా అన్నదానం చేశామని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఓబులపతి, కిష్టప్ప రామకృష్ణ, రామలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

Editor, Published and Owned by C Hari Krishna, Published from D.no 1-3-780, Rajaka Nagar, Anantapur - 515001, Printed from NALIVELI EXPRESS PRINTERS Hno. 1-1A9T-10, Main Road, Pattikonda, Kurnool 518380, EDITOR : C HARI KRISHNA" Mobile number: 9182495405